సంక్లిష్ట సమస్యలకు పరిష్కారం.. సూపర్ కంప్యూటర్

జపాన్ నూతన ప్రధానిగా షిగెరు ఇషిబా

- జపాన్ అధికార లిబరల్ డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష ఎన్నికలో విజయం సాధించిన షిగెరు ఇషిబా ప్రధా న మంత్రిగా ఎన్నికయ్యారు.
- ప్రస్తుత ప్రధాని పుమియో కిషిదా పదవీకాలం అక్టోబర్ 1తో ముగియడంతో ప్రధానిగా షిగెరు ఇషిబా బాధ్యతలు చేపట్టనున్నారు.
- అధికార పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన వారే జపాన్‌లో ప్రధానమంత్రి పదవి చేపడతారు.
- షిగెరు ఇషిబా జపాన్ ప్రధాన మంత్రి పుమియో కిషిదా వారసుడు, గతంలో రక్షణ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.
- 1986లో 29 ఏళ్ల వయసులో ఎల్‌డీపీ టికెట్‌పై తొలిసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారు.
- 38 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో కీలక పదవులు చేపట్టారు.

సునామీ సంసిద్ధతపై మాక్ ఎక్సర్‌సైజ్

- హైదరాబాద్ ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషియన్ ఇన్ఫర్మేషన్ సర్వీసెస్, నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీల సంయుక్త ఆధ్వర్యంలో సునామీ వంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే విషయంలో సంసిద్ధతను పెంచుకునేందుకు 'మాక్ ఎక్సర్‌సైజ్' నిర్వహించారు.
- సునామీ ఎప్పుడు సంభవిస్తుందో తెలియదు కాబట్టి, అలాంటి విపత్తులు వచ్చినప్పుడు త్వరితంగా స్పందించి తీసుకోవాల్సిన చర్యలపై దృష్టిని కేంద్రీకరించారు.
- ఈ కార్యక్రమంలో సునామీ సంసిద్ధతను పెంచుకునేందుకు వివిధ కమ్యూనికేషన్ ఛానళ్ల పని తీరును పరిశీలించారు.
- నవంబర్ 5న వరల్డ్ సునామీ అవేర్నెస్ డే సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించారు.

పరమ్ రుద్ర సూపర్ కంప్యూటర్ల ఆవిష్కరణ

- శాస్త్రీయ పరిశోధనల కోసం రూ.130 కోట్లతో 'పరమ్ రుద్ర' సూపర్ కంప్యూటర్ల (Param Rudra Super computers)ను ప్రధాని వర్చువల్‌గా ప్రారంభించారు. దీంతోపాటు వాతావరణం, సంబంధిత పరిశోధనల కోసం రూ.850 కోట్లతో రూపొందించిన హై-పెర్ఫామెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్ (హెచ్‌పీసీ)ను సైతం ఆవిష్కరించారు.
- నేషనల్ సూపర్ కంప్యూటింగ్ మిషన్ కింద ఈ మూడు సూపర్ కంప్యూటర్లు కూడా దేశీయంగా అభివృద్ధి చేశారు.
- పరమ్ రుద్ర సూపర్ కంప్యూటర్లను సరికొత్త హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ సాంకేతికతలతో తయారు చేశారు.
- ఈ సూపర్ కంప్యూటర్లను పుణెలో జెయింట్ మీటర్ రేడియో టెలీస్కోప్ (జీఎంఆర్‌టీ), ఢిల్లీలోని ఇంటర్ యూనివర్సిటీ యాక్సిలరేటర్ సెంటర్ (ఐయూఏసీ), కోల్‌కతాలో ఎస్ఎన్ బోస్ సెంటర్ సూపర్ కంప్యూటర్లను శాస్త్రవేత్తలు ఉపయోగించనున్నారు.

వీటి ప్రత్యేకతలు

1. పరమ్ రుద్ర సూపర్ కంప్యూటర్లు అత్యంత సంక్లిష్ట గణనలను ఎంతో వేగంతో నిర్వహించగలవు.
2. వాతావరణ సూచన, క్లైమేట్ మోడలింగ్, డ్రగ్ డిస్కవరీ, మెటీరియల్ సైన్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వంటి రంగాల్లో పరిశోధన కోసం వీటిని ఉపయోగిస్తారు.
3. పరిశోధకులకు సవాలుగా మారుతున్న సమస్యలను పరిష్కరించడానికి, ముఖ్యమైన ఆవిష్కరణలు చేయడానికి అవసరమైన గణన సాధనాలను ఈ సూపర్ కంప్యూటర్లు అందిస్తాయి.
4. జెయింట్ మీటర్ రేడియో టెలీస్కోప్ (జీఎంఆర్‌టీ), సూపర్ కంప్యూటర్ ఫాస్ట్ రేడియో బర్స్ట్స్ (ఎఫ్ఆర్‌బీ), ఇతర ఖగోళ దృగ్విషయాలను శోధించడానికి ఎంతగానో ఉపయోగపడతాయి.
5. ఇంటర్ యూనివర్సిటీ యాక్సిలరేటర్ సెంటర్ సూపర్ కంప్యూటర్ అందుబాటులోకి రావడంతో మెటీరియల్ సైన్స్, అటామిక్ ఫిజిక్స్ వంటి రంగాల్లో పరిశోధనలు మెరుగవుతాయి.
6. ఎస్ఎన్ బోస్ సెంటర్ సూపర్ కంప్యూటర్‌తో ఫిజిక్స్, కాస్మాలజీ, ఎర్త్ సైన్స్ వంటి రంగాల్లో అధునాతన పరిశోధనలను నిర్వహించవచ్చు.
7. కుంభవృష్టి, వేడి గాలులు, తుఫాన్లు, భారీ వర్షం, వడగండ్ల వాన, కరువు పరిస్థితులను అంచనా వేసేందుకు ఈ అత్యంత శక్తిమంతమైన కంప్యూటింగ్ వ్యవస్థలు పనిచేస్తాయి.
8. సూపర్‌కంప్యూటర్లు ఫిజిక్స్ నుంచి ఎర్త్ సైన్స్, కాస్మాలజీ వరకు అధునాతన పరిశోధనలు చేయడానికి దోహదపడతాయి.

- జాతీయ సూపర్ కంప్యూటింగ్ మిషన్‌ను 2015లో కేంద్రప్రభుత్వం ప్రారంభించింది.

స్వలింగ వివాహాలకు చట్టబద్ధత

- స్వలింగ వివాహాలను చట్టబద్ధం చేయాలన్న ఉద్దేశంతో తీసుకొచ్చిన వివాహ సమానత్వ బిల్లుకు జూన్‌లో సెనేట్ ఆమోదం తెలపగా, థాయ్‌లాండ్ రాజు మహా వజలాంగ్‌కర్ణ్ తాజాగా సంతకం చేయడంతో చట్టరూపం దాల్చింది. ఇది 2025, జనవరి 22 నుంచి అమల్లోకి రానుంది.
- సంబంధిత బిల్లు జూన్‌లో సెనేట్ ఆమోదం పొందింది.
- దీంతో ఆగ్నేయాసియా దేశాల్లో స్వలింగ సంబంధాలకు అధికారిక గుర్తింపు ఇచ్చిన తొలి దేశంగా థాయ్‌లాండ్ నిలిచింది.
- దీని ప్రకారం వివాహ చట్టంలో భార్య, భర్త వంటి పదాలకు బదులుగా ఇకపై వ్యక్తి, స్త్రీ, పురుషుడు అనే పదాలు వాడతారు. స్వలింగ జంటకు దత్తత, వారసత్వంతో పాటు పూర్తిస్థాయి ఆర్థిక, వైద్య,

చట్టపరమైన హక్కులు లభిస్తాయి.
- నేపాల్(2015), తైవాన్ (2019) తర్వాత ఆసియాలో స్వలింగ వివాహాలకు చట్టబద్ధత కల్పించిన మూడో దేశంగా థాయ్‌లాండ్ నిలిచింది.

అరుణాచల్ ప్రదేశ్‌లో పర్వతానికి ఆరో దలైలామా పేరు

- జాతీయ పర్వతారోహణ, సాహస క్రీడల సంస్థ National Institute of Mountaineering and Allied Sports (NIMAS) బృందం 15 రోజుల సాహస యాత్ర చేపట్టి, అరుణాచల్ ప్రదేశ్‌లోని గొరిచెన్ శ్రేణిలో 20,942 అడుగులు ఎత్తు ఉన్న ఓ పర్వతానికి ఆరో దలైలామా పేరు పెట్టింది.
- ఈ పర్వతం వాస్తవాధీన రేఖకు దగ్గర్లోనే ఉంది. ఇంతవరకు ఈ పర్వతానికి పేరు పెట్టకపోవడంతో ఇప్పుడు దలైలామా అపార విజ్ఞానానికి, మోనా తెగకు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా పర్వతానికి పేరు పెట్టినట్లు రక్షణశాఖ తెలిపింది. ఆరో దలైలామా-త్సాంగ్యాంగ్ గ్యాత్సో మాన్ తవాంగ్ ప్రాంతంలో 1682లో జన్మించారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని దిరాంగ్‌లో నెలకొన్న నిమాస్ సంస్థ- భారత రక్షణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తుంది.

ఆసియా పవర్ ఇండెక్స్‌లో భారత్ స్థానం

- ఆస్ట్రేలియాకు చెందిన లోవీ సంస్థ విడుదల చేసిన ఆసియా పవర్ ఇండెక్స్ వార్షిక జాబితాలో అమెరికా 81.7 స్కోరుతో తొలి స్థానంలో నిలవగా, చైనా (72.7), భారత్ (39.1), జపాన్ (38.9) నాలుగో స్థానం, ఆస్ట్రేలియా (31.9) ఐదో స్థానం, రష్యా (31.1) ఆరో స్థానంలో నిలిచాయి.
- ఇండో-పసిఫిక్ ప్రాంతంలోని దేశాలను ప్రభావితం చేసే సామర్థ్యమున్న 27 దేశాలు, ప్రాంతాలతో ఈ సూచీని రూపొందించింది.
- ఈసారి జపాన్‌ను వెనక్కినెట్టి భారత్ తన ర్యాంకును మెరుగుపర్చుకుంది.
- భారతదేశం ఆసియా పవర్ ఇండెక్స్‌లో మూడో స్థానానికి చేరుకోవడానికి ప్రధాన కారణాలు: బలమైన ఆర్థిక వృద్ధి, యువ జనాభా (భవిష్యత్ సామర్థ్యం), ప్రాంతీయ భద్రత, దౌత్యపరమైన ప్రభావం వంటి అంశాలు.
- కొవిడ్-19 మహమ్మారి సమయంలో అమెరికా, చైనా, యూరోపియన్ యూనియన్ దేశాల ఆర్థిక వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, భారత ఆర్థిక వ్యవస్థ బల ంగా కొనసాగింది.
- అలాగే, కొవిడ్ మహమ్మారి తర్వాత భారత్ అద్భుతంగా పుంజుకుంది. దేశ ఆర్థిక సామర్థ్యం 4.2 పాయింట్లు పెరిగింది.
- 2018లో లోవీ ఇన్‌స్టిట్యూట్ ప్రారంభించిన ఆసియా పవర్ ఇండెక్స్ ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోని పవర్ డైనమిక్స్‌ను రేటింగ్ చేస్తుంది.

సరస్ ఫెయిర్-2024

- సెప్టెంబర్ 27న నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో 'సరస్ ఫెయిర్- 2024' జరిగింది.
- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, దీన్ దయాళ్ అంత్యోదయ యోజన -జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, రాష్ట్ర గామీణాభివృద్ధి శాఖ పరిధిలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆధ్వర్యంలో ఈ మేళా అక్టోబర్ 7 వరకు నిర్వహించారు.
- స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులు, చేనేత, హస్తకళ నైపుణ్యతలకు మార్కెట్ లింకేజీలను కల్పించడానికి ఈ మేళా ద్వారా చర్యలు తీసుకున్నారు.
- జాతీయ స్థాయిలో వివిధ ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చేందుకు వివిధ రాష్ట్రాల నుంచి 250కి పైగా స్వయం సహాయక సంఘాల మహిళా గ్రామీణ కళాకారుల ఉత్పత్తులను ఒకే వేదికపైకి

తీసుకురావడమే మేళా లక్ష్యం.
- ఈ మేళాలో ఆదిలాబాద్ డోక్రా లోహపు బొమ్మలు, పోచంపల్లి ఇక్కత్ చీరలు, గద్వాల్ పట్టు చీరలు, ఆదిలాబాద్ అగరబత్తులు, జగిత్యాల హెర్బల్ ఉత్పత్తులు, జనగామ మసాలా దినుసులు, కుమ్రంభీం ఆసిఫాబాద్ గిరిజన హస్త కళాకృతులు, రాజన్న సిరిసిల్ల చేనేతలు, నిర్మల్ పెయింటింగ్స్, మేడ్చల్ పిండి వంటలు, మెదక్ సిరిధాన్యాలతో పాటు ఏపీ కొండపల్లి బొమ్మలు, బీహార్ లక్క గాజులు, బెంగాల్ ఝూట్ ఉత్పత్తులు పదర్శించారు.

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

బెల్‌లో..

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 25
- **పోస్టులు:** డిప్యూటీ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, ప్రొబేషనరీ ఆఫీసర్
- దరఖాస్తు, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు.
- **వెబ్‌సైట్:** www.bel-india.in

ఎన్‌హెచ్‌బీలో...

ది నేషనల్ హౌసింగ్ బ్యాంక్ (ఎన్‌హెచ్‌బీ)లో రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 19
- **పోస్టులు:** మేనేజర్, డిప్యూటీ మేనేజర్
- **విభాగాలు:** క్రెడిట్, డేటా సైంటిస్ట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 1
- **వెబ్‌సైట్:** www.nhb.org.in

జీఎంసీలో...

జోగులాంబ గద్వాల జిల్లాలోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీ (జీఎంసీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 38
- **పోస్టులు:** అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సీనియర్ రెసిడెంట్
- **ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా
- **ఇంటర్వ్యూ తేదీలు:** అక్టోబర్ 16-18
- **వెబ్‌సైట్:**https://gadwal.telangana.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్: జనరల్ ఎస్సే, ఆధునిక భారతదేశ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

'రాబందుల గణన 2024' ప్రాజెక్టును ప్రారంభించిన అంతర్జాతీయ సంస్థ?

గ్రూప్స్ ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

1. పది దేశాల్లో కీలకమైన మానవుల అవసరాలను తీర్చడానికి సెంట్రల్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఫండ్ నుంచి $100 మిలియన్లను కేటాయించింది?
1) యునైటెడ్ నేషన్స్
2) వరల్డ్ బ్యాంకు
3) న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు
4) ది షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్
2. స్కిల్ డెవలప్‌మెంట్, ఎంట్రెపెన్యూర్‌షిప్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని టూరిజం & హాస్పిటాలిటీ వరకు విలువ చేసే మూడేళ్ల భాగస్వామ్యం కోసం ఏ చెల్లింపు అగ్రిగేటర్‌తో అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది?
1) Pay Pal 2) Stripe
3) Google Pay 4) Visa
3. ఉత్తరప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు మూడు కొత్త వందేభారత్ రైళ్లను ప్రధానమంత్రి మోదీ ప్రారంభించారు, స్వదేశంలో అభివృద్ధి చేసిన రైలు మొదటి సారి ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?
1) 2020 2) 2018
3) 2019 4) 2021
4. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ స్టాండింగ్ SH1 ఈవెంట్‌లో 2024 పారాలింపిక్స్ మొదటి కాంస్య పతకాన్ని ఎవరు గెలుచుకున్నారు?
1) మోనా అగర్వాల్
2) అవని లేఖరా
3) సావేద్ర
4) సుమిత్ అంటిల్
5. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నాలుగు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు నవరత్న హోదాను మంజూరు చేశారు. NH{C, సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సట్లెజ్ జల్ విద్యుత్ నిగమ్ ప్రస్తుతం మొత్తం నవరత్న హోదా పొందిన సంస్థల సంఖ్య ఎంతకు పెరిగింది?
1) 20 2) 22 3) 25 4) 19
6. ఐఎన్ఎస్ తబార్ ఇటీవల ఏ దేశానికి చెందిన నౌకాదళ నౌక అటాలమాతో మారిటైమ్ పార్టనర్‌షిప్ ఎక్సర్‌సైజ్ నిర్వహించింది?
1) అర్జెంటీనా 2) స్పెయిన్
3) ఫ్రాన్స్ 4) ఇటలీ
7. WHO కవ్రేపాలంచోక్ జిల్లాలోని ధులిఖేల్ మున్సిపాలిటీని ఆసియాలో మొదటి ఆరోగ్యకరమైన నగరం, రెండో ఆరోగ్యకరమైన నగరంగా ప్రకటించింది. ఇది ఏ దేశానికి చెందిన ప్రాంతం?
1) భూటాన్ 2) నేపాల్
3) ఇండియా 4) శ్రీలంక
8. ప్రతిష్ఠాత్మక పసిఫిక్ ఆసియా ట్రావెల్ అసోసియేషన్ (పీఏటీఏ) గోల్డ్ అవార్డు 2024ను ఏ రాష్ట్ర ప్రభుత్వ టూరిజం గెలుచుకుంది?
1) తెలంగాణ 2) కర్ణాటక
3) మహారాష్ట్ర 4) కేరళ
9. ఏ భారతీయ సాయుధ దళం ఇటీవల తన హీరోల విజయాలు గుర్తు చేస్తూ మొదటి కామిక్ బుక్ సిరీస్‌ను ప్రారంభించింది?
1) ఇండియన్ ఎయిర్ ఫోర్స్
2) ఇండియన్ ఆర్మీ
3) ఇండియన్ కోస్ట్ గార్డ్
4) ఇండియన్ నేవీ
10. అస్నా తుపాను గుజరాత్‌లోని కచ్ తీరం, పాకిస్థాన్ పరిసర ప్రాంతాల్లో ఏర్పడింది. ఈ పేరును ఏ దేశం సూచించింది?
1) అఫ్గానిస్థాన్ 2) పాకిస్థాన్
3) ఇండియా 4) ఉజ్బెకిస్థాన్
11. పర్యావరణ పరిరక్షణకు, యానిమేషన్ ద్వారా శాంతిని పెంపొందించడానికి జపనీస్ యానిమేటర్ చేసిన కృషికి గాను రామన్ మెగసేసే అవార్డు-2024తో సత్కరించబడినవారు?
1) Akimi Ota
2) Hayao Miyazak
3) Toshio Suzuki
4) Nirmala Sitharaman
12. నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా 56వ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం కాలుష్యాన్ని తగ్గించడంలో, గంగా నది పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడంలో కీలకమైన రూ.265 కోట్ల విలువైన తొమ్మిది ప్రాజెక్టులు ఆమోదించింది. ఈ సమావేశం ఏ నగరంలో జరిగింది?
1) గాజియాబాద్ 2) ఛత్తీస్‌గఢ్
3) న్యూఢిల్లీ 4) కోల్‌కతా
13. ఇటీవల జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మొదటి క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
1) తెలంగాణ 2) ఏపీ
3) కర్ణాటక 4) బీహార్
14. ఫార్ములా-4 నైట్ స్ట్రీట్ కార్ రేసింగ్ ఈవెంట్‌ను ఏ నగరం నిర్వహిస్తుంది?
1) హైదరాబాద్ 2) చెన్నై
3) ముంబయి 4) కోల్‌కతా
15. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన వారు?
1) సతీశ్ కుమార్
2) శ్రీకాంత్ మాధవ్ వైద్య
3) ప్రవీణ్ కుమార్
4) నల్ల అజయ్ కుమార్
16. దేశవ్యాప్తంగా పోషకాహార లోపంపై అవగాహన కల్పించడానికి ఏడో రాష్ట్రీయ పోషణ్ యాప్‌ను ఎక్కడ ప్రారంభించారు?
1) మధ్యప్రదేశ్ 2) గుజరాత్
3) అసోం 4) ఏపీ
17. సుప్రీంకోర్టు 75 సంవత్సరాలను పురస్కరించుకుని స్మారక పోస్టల్ స్టాంపును విడుదల చేసినవారు?
1) డీవై చంద్రచూడ్
2) జగదీప్ దన్‌ఖడ్
3) ద్రౌపది ముర్ము
4) మోదీ
18. పారిస్ పారాలింపిక్స్‌లో సెప్టెంబర్ 2న పురుషుల హైజంప్ విభాగంలో రజత పతకాన్ని సాధించిన క్రీడాకారుడు?
1) నిశద్ కుమార్ 2) తంగవేలు
3) మను విక్రమ్ 4) ప్రసాద్ బాబు
19. భారత పారా అథ్లెట్ ప్రీతి పాల్ కాంస్య పతకాన్ని ఏ విభాగంలో సాధించింది?
1) 200 మీటర్ల రన్నింగ్
2) 100 మీటర్ల రన్నింగ్
3) 400 మీటర్ల రన్నింగ్
4) 800 మీటర్ల రన్నింగ్
20. భారత వైమానిక దళం డిప్యూటీ చీఫ్‌గా ఇటీవల నియమితులైన ప్రస్తుత ఎయిర్ మార్షల్?
1) తేజెందర్ భాటియా
2) జోగేందర్ సింగ్
3) ప్రకాశ్ ఠాకూర్
4) జితేందర్ సింగ్
21. కేంద్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ నివేదిక ప్రకారం దేశంలో అరుదైన వ్యాధులున్న టాప్ టెన్ రాష్ట్రాల జాబితాల్లో ముందు వరుసలో ఉన్న రాష్ట్రం?
1) ఉత్తర్‌ప్రదేశ్ 2) తెలంగాణ
3) ఏపీ 4) కేరళ
22. ప్రపంచంలో అంతరించిపోతున్న రాబందుల జనాభాను రక్షించడానికి 'రాబందుల గణన 2024' అనే కొత్త ప్రాజెక్టును ప్రారంభించిన అంతర్జాతీయ సంస్థ?
1) వరల్డ్ వైడ్ ఫండ్
2) వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్
3) యునైటెడ్ నేషన్స్
4) వరల్డ్ ఫుడ్ ఆర్గనైజేషన్

సమాధానాలు

1. 1	2. 4	3. 3	4. 1
5. 3	6. 2	7. 2	8. 4
9. 1	10. 2	11. 2	12. 3
13. 4	14. 2	15. 1	16. 2
17. 1	18. 1	19. 1	20. 4
21. 1	22. 1		

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
9652578639

1. దేశవ్యాప్తంగా పోషకాహార అవగాహన, శ్రేయస్సును పెంపొందించే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగు వేసిన రాష్ట్రీయ పోషణ్ ఏడో ఎడిషన్ ఏ నగరంలో ప్రారంభించారు?
1) గాంధీనగర్ 2) వడోదర
3) సూరత్ 4) జామ్‌నగర్
2. ఇటీవల వార్తల్లో నిలిచిన 'ఆపరేషన్ భేడియా'ను ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) ఉత్తరాఖండ్ 2) మధ్యప్రదేశ్
3) ఉత్తర్‌ప్రదేశ్ 4) కర్ణాటక
3. ఎస్బీఐ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) రమన్ మోహన్ రావు
2) సూర్య చంద్ర
3) శ్రీనివాసుల శెట్టి
4) ప్రదీప్ కుమార్
4. హాకీ మహిళల ఆసియా చాంపియన్స్ ట్రోఫీ 2024, నవంబర్ 11 నుంచి 20 వరకు ఏ రాష్ట్రంలో జరుగుతుందని హాకీ ఇండియా ప్రకటించింది?
1) కర్ణాటక 2) గుజరాత్
3) జార్ఖండ్ 4) బీహార్
5. 2024, ఆగస్టులో దేశంలో జీఎస్టీ వసూళ్లు ఎన్ని లక్షల కోట్లకు చేరుకున్నాయి?
1) రూ.1.68 లక్షల కోట్లు
2) రూ.1.78 లక్షల కోట్లు
3) రూ.2.10 లక్షల కోట్లు
4) రూ.1.75 లక్షల కోట్లు
6. పారిస్ 2024 ఒలింపిక్ క్రీడలకు అచంచలమైన మద్దతునిచ్చినందుకు గుర్తింపుగా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఎవరికి బంగారు ఒలింపిక్ ఆర్డర్‌ను అందజేసింది?
1) జార్జియ మెలోని
2) నరేంద్ర మోదీ 3) జో బైడెన్
4) ఇమాన్యుయేల్ మాక్రాన్
7. అక్టోబర్‌లో జరిగే షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ కౌన్సిల్ ఆఫ్ గవర్నమెంట్ సమావేశానికి ప్రధాని మోదీని ఏ దేశం ఆహ్వానించింది?
1) పాకిస్థాన్ 2) చైనా
3) అఫ్గానిస్థాన్ 4) బంగ్లాదేశ్
8. మధ్యధరా సముద్రంలో సెప్టెంబర్ 2 నుంచి 4 వరకు జరిగిన ఇండో-ఫ్రెంచ్ ద్వైపాక్షిక నౌకాదళం ఎక్సర్‌సైజ్ వరుణ కోసం ఇండియన్ నేవీకి చెందిన ఏ విమానం పాల్గొన్నది?
1) P8I aircraft
2) Mikoyan Mig-29K
3) Dornier228
4) Kamov Ka-27
9. అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ (ఏఐఎఫ్) పథకం కింద అత్యుత్తమ్ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రం ఏది?
1) తెలంగాణ 2) మధ్యప్రదేశ్
3) ఏపీ 4) గుజరాత్
10. పారిస్ పారాలింపిక్ గేమ్స్ 2024లో పురుషుల ఈవెంట్‌లో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్న నితేశ్‌కుమార్ ఏ క్రీడకు చెందినవాడు?
1) పారా షటిల్
2) పారా బ్యాడ్మింటన్
3) పారా షూటింగ్ 4) జావెలిన్ త్రో
11. 2024, సెప్టెంబర్ 2న కేబినెట్ మీటింగ్‌లో ఎన్ని నూతన సాగు పథకాలను ఆమోదించారు?
1) 4 2) 5 3) 6 4) 7
12. రూ. 26 వేల కోట్లతో ఎన్ని ఏరో ఇంజిన్లను సమకూర్చుకునేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది?
1) 230 2) 240
3) 250 4) 260
13. మహారాష్ట్రలోని ముంబయి మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ మధ్య రూ.18,036 కోట్లతో ఎన్ని కిలోమీటర్ల కొత్త రైలు మార్గ నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది?
1) 307 2) 308
3) 309 4) 310
14. బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌక సమస్యల కారణంగా ఐఎస్ఎస్‌లో చిక్కుకుపోయిన నాసా వ్యోమగాములను తిరిగి తీసుకురావడానికి 2024, సెప్టెంబర్ 28న ఏ కంపెనీ మిషన్‌ను ప్రారంభించింది?
1) బ్లూ ఆరిజన్ 2) స్పేస్ఎక్స్
3) రాకెట్ ల్యాబ్
4) నార్త్రోప్‌గ్రుమన్
15. కొత్త క్యాట్ ఫిష్ జాతి ఎక్సోస్టోమా సెంటిమోనోయే ఏ రాష్ట్రంలో కనుగొన్నారు?
1) నాగాలాండ్ 2) అసోం
3) మేఘాలయా 4) మణిపూర్
16. ది ఇండియన్ న్యూస్ పేపర్ సొసైటీకి అధ్యక్షుడిగా ఎన్నికైనవారు?
1) శ్రేయమ్స్ కుమార్
2) విక్రమ్ సింగ్
3) శ్రేయస్ తిరువేరి
4) ఆదర్శగాంధీ

సమాధానాలు

1. 1	2. 3	3.1	4.4
5. 4	6. 4	7.1	8.1
9. 2	10. 1	11.4	12.2
13. 3	14. 2	15.1	16.1